# అబ్దుల్ అజీజ్ ను కలిసిన కావ్య కృష్ణారెడ్డి





ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి
నెల్లూరు







మంగళవారం ఫిబ్రవరి 6 2024 పేజీలు : 8


# భారీ మెజార్టీ రావాలి

- వాకాడులో వైసీపీ నాయకులు భేటీ
- ఎక్కడా మెజారిటీ తగ్గకూడదు
- స్వర్ణముఖికి తెలుగు గంగ జలాలు రప్పించాలంటూ రామక్‌కుమార్‌రెడ్డికి పార్టీ శ్రేణులు విజ్ఞప్తి
- రైతులకు ఎంతో ఉపయోగం

**వాకాడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)**

గూడూరు నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి మేరీగ మురళీధర్ కు వాకాడులో భారీ మెజార్టీ రావాలని వాకాడు వైకాపా నాయకులకు రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్, తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నే దుర మల్లీ రామ్ కుమార్ రెడ్డి సూచించారు. సోమవారం ఉదయం వాకాడులోని రామ్ కుమార్ రెడ్డి గృహములో ఎం ఎల్ సి మేరిగ మురళీధర్ తో కలిసి వాకాడు మండలం వైకాపా నాయకులతో సమావేశమైయ్యారు. గత ఎన్నికలలో వచ్చిన మెజార్టీ తదితర అంశాలు గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీనియర్ రాజకీయ నాయకు డు కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిసారి వాకాడు మండలంలో వైకాపా కు భారీ మెజార్టీ


మిగతా 3లో






## సీఎం జగన్‌ను కలిసిన... ఎమ్మెల్సీ బల్లి

- బల్లిని ఆప్యాయంగా పలకరించిన సీఎం జగన్
- ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జగన్‌ను కలిసి ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి


వివరాలు 3 లో..


# హిందూ ధర్మ పరిరక్షణ కోసమే శ్రీవేంకటేశ్వర ధార్మిక సదస్సు

**టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ▸▸ అరవై మంది పీ పీఠాధిపతులు, మఠాధిపతుల సూచనలు, సలహాలతో తీర్మానాలు వెల్లడి ▸▸ ధార్మిక సదస్సు నిర్వహణలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి కృషికి ప్రశంసలు**



తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : బిసనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసమే తిరుమలలో శ్రీవేంకటేశ్వర ధార్మిక సదస్సు నిర్వహించినట్టు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. మూడు రోజుల పాటు తిరుమల ఆస్థాన మండపంలో నిర్వహించిన ధార్మిక సదస్సు సోమవారం పరిసమాప్తి కాగా సదస్సు తీసుకున్న తీర్మానాలను టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డితో కలిసి, పీఠాధిపతులు మఠాధిపతుల సమక్షంలో మీడియా ప్రతినిధులకు భూమన వెల్లడించారు. ధార్మిక సదస్సు విజయ వంతంగా నిర్వహించడం శ్రీవేంకటేశ్వర స్వామి అనుగ్రహంగా భావించారు. టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి కృషి వల్లే ధార్మిక సదస్సు విజయ వంతంమైందని ప్రశంసించారు. టీటీడీ జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. తిరుమల వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి, శ్రీ మహా విష్ణువే కొలువై ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం అన్నారు. చక్రవర్తులు, రాజులు సామంతలు, ఆర్కాట్ నవాబులు, బ్రిటీష్ వారు, మహంతుల పరిపాలన నుంచి..1933 వ సంవత్సరం తిరుమల తిరుపతి దేవస్థానాల పాలక మండలిగా ఏర్పడిందని గుర్తు చేశారు. దాదాపు 90 సంవత్సరాల కిందట నుంచి పాలక మండలి కార్యనిర్వహణలో దాస సాహిత్య ప్రాజెక్టు, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వాజ్మయ ప్రాజెక్ట్, అన్నమాచార్య ప్రాజెక్ట్, అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు, నాలాయిర దివ్యప్రభంధ ప్రాజెక్ట్, శ్రీనివాస కల్యాణోత్సవ శ్రీవేంకటేశ్వర వైభవోత్సవ ప్రాజెక్టుల ద్వారా ధార్మిక ప్రచార కార్యక్రమాల విస్తృతంగా జరుగుతోందని చెప్పారు. హైందవ సనాతన ధర్మాన్ని , సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించాలనే సదాశయంతో ఇలాంటి ప్రాజెక్టులను టీటీడీ ఆమల్లోకి తెచ్చిందని వివరించారు. అనేక ధర్మ, ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందన్నారు. దశాబ్దాల తరబడి గో సంరక్షణకు శ్రీకారం చుట్టిందని ఉద్ఘాటించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాన్ని దశదిశలు వ్యాపింప చేయడానికి తాను


మిగతా 2లో

ప్రజాప్రశ్న

మంగళవారం 6 ఫిబ్రవరి 2024

## అబ్దుల్ అజీజ్ ను కలిసిన కావ్య కృష్ణారెడ్డి



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :**కావలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా నియమితులైన దగుమాటి కావ్య కృష్ణారెడ్డి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను నెల్లూరులోని హరినాధపురం లో గల వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు గెలుపు దిశగా చేపట్టవలసిన చర్యల పై చర్చించారు. వారితో పాటు పమ్మి డి రవికుమార్ చౌదరి, రాజ్ కుమార్ చౌదరి ఉన్నారు.

## ప్రతి సోమవారం కలెక్టరేట్లో సేంద్రీయ కూరగాయల విక్రయం

▸▸ డిఆర్డిఎ పిడి సాంబశివారెడ్డి



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు కలెక్టరేట్లో ప్రతి సోమవారం సేంద్రియ కూరగాయలను విక్రయించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో సేంద్రియ కూరగాయల స్టాల్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ కలెక్టరేట్లో సోమవారం జరుగుతున్న స్పందన కార్యక్రమానికి జిల్లా నలమూలల నుంచి ప్రజలు వస్తుంటారని, వీరందరికీ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన నాణ్యమైన కూరగాయలను విక్రయించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఎటువంటి రసాయనిక మందులు లేకుండా సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను ప్రతి సోమవారం విక్రయించడం ద్వారా ప్రజల్లో సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కలుగుతుందన్నారు. పొదుపు సంఘాల్లోని మహిళలు ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం అభి నందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసే సేంద్రియ కూరగాయలను కొనుగోలు చేయాలని, మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించే సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని కోరారు.

## వీపీఆర్ కు అరుదైన గౌరవం



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం అరుదైన ఘనత దక్కించుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్ కుర్చీలో ఆసీనులై , ప్యానెల్ వైస్ ఛైర్మన్‌గా సభను నడిపించారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం రాజ్యసభ ప్యానెల్ వైస్ ఛైర్మన్ హోదాలో.. ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ స్థానంలో కూర్చొని సభను సజావుగా నడిపించారు. 2018, ఏప్రిల్లో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన శ్రీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి పదవీ కాలం ఈ ఏడాది ఏప్రిల్ నెలతో ముగియనుంది. ఈ సందర్భంగా రాజ్యసభ్యులుగా ఆయన అందించిన విశేష సేవలకు గుర్తుగా రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్ ప్యానెల్ వైస్ ఛైర్మన్‌గా ఇటీవల ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం ఆయన ఛైర్మన్ స్థానంలో ఆసీనులై సభను నడిపించారు.

# స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

▸▸ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ షా



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక జెకెసి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంత%శీ%గా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన స్పందన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లా అధికారులు సదరు అర్జీలపై నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి అని, పెండింగ్ అర్జీలను త్వరిత గతిన అర్థవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్పందన అర్జీదారులు రిజిస్ట్రేషన్ చేసుకునే కౌంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, ఎస్ డి సి లు కోదండ రామిరెడ్డి, భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు,చంద్ర శేఖర్ నాయుడు, లాండ్ ప్రొటెక్షన్ సెల్ రామ మోహన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఐశా, పావని తదితరులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, స్పందన ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

### శాఖల వారీగా అర్జీల వివరాలు

రెవెన్యూ శాఖ - 153, పోలీస్ శాఖ - 2, ఎంపిడిఓ - 4, విద్యుత్ శాఖ - 2,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శాఖ - 1, డబ్ల్యు.డి.సి.డబ్ల్యు - 1, పి.డి హౌసింగ్ - 4, పోలీస్ శాఖ - 2, మునిసిపల్ కమిషనర్ - 3, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ - 1, ఎస్ ఈ ఇరిగేషన్ - 1, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ - 1, జిల్లా భూగర్భ గనుల శాఖ - 1, డి.ఆర్ - 2, పశు సంవర్ధక శాఖ - 1, డి.ఎల్.డి. ఓ - 1, వెరసి మొత్తం 201 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే పోటీ కి “”సిద్ధం

▸▸ పిసిసి డెలిగేట్ తీగల భాస్కర్



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మళ్ళీ తిరిగి పూర్వ వైభవం వస్తుంది అని పిసిసి చీఫ్ గా వైఎస్ షర్మిల పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు కార్యకర్తలలో నూతన ఉత్సాహం పెరిగిందని తనకు జనరల్ స్థానాలలో తిరుపతి జిల్లా లో ఎక్కడైనా పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధం అని పిసిసి డెలిగేట్ తీగల భాస్కర్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడతూ గత 20 సంవత్సరాల పైగా కాంగ్రెస్ పార్టీ లో పని చేసెను అని పార్టీ అధికారం లో ఉన్న లేకపోయినా నిరంతరం పార్టీ కోసం ఒక నిభంధ కలిగిన కార్యకర్త గా పని చేసినట్లు మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ అధ్వర్యంలో అనేక ఉద్యమాలు, ప్రభుత్వంకు వ్యతిరేకం ప్రజా సమస్యల పై పోరాటం చేసినట్లు తెలిపారు. తమ సామజిక వర్గం అధిక సంఖ్యలో ఉన్న తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అవకాశం ఇస్తే వైఎస్ షర్మిల అధ్యక్షతన చింతా మోహన్ అధ్వర్యంలో విజయం సాధిస్తాను అని తీగల భాస్కర్ ఈ సందర్భంగా తెలిపారు.

# నోడల్ అధికారులు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలి

▸▸ జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ శాఖల నోడల్ అధికారులు తమకు కేటాయించిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో ఎన్నికల ప్రక్రియపై డిఆర్ఓ సంబంధిత ఎన్నికల విధులు కేటాయించబడిన నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవి అని, ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు తమకు కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా వారి విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ విధులు కేటాయించబడిన జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి, ఐజర్ లలో పెండింగ్ పనులు మార్చి నాటికి పూర్తి అయ్యేలా చర్యలు

▸▸ జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మి షా



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** కేంద్ర విద్యాసంస్థలు ఐఐటి , ఐజర్ లలో పెండింగ్ పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ శ సిఎస్ కి వివరించారు. సోమవారం మధ్యాహ్నం ఐఐటి, ఐజర్ కు సంబంధించిన పలు అంశాలపై విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కే.ఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో, అధికారులతో కలిసి సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించగా తిరుపతి కలెక్టరేట్ నుండి తిరుపతి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జెసి శుభం బన్సల్, ఐఐటి, ఐజర్ సంస్థల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ కి జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఐఐటి, ఐజర్ విద్యా సంస్థలకు సంబంధించిన పెండింగ్ అంశాలను రానున్న మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలోనే సమన్వయ సమావేశం నిర్వహించి బస్ షెల్టర్, వీధి దీపాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ త్రాగునీరు తదితర పెండింగ్ సమస్యలపై పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఐఐటి, ఐజర్ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో ఐఐటి, ఐజర్ ప్రతినిధులు, జి సెక్షన్ సూపరింటెండెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 6 ఫిబ్రవరి 2024

# హిందూ ధర్మ పరిరక్షణ కోసమే శ్రీవేంకటేశ్వర ధార్మిక సదస్సు



**మొదటి పేజీ తరువాయి :** గతంలో అధ్యక్షుడిగా ఉన్న కాలంలోనే... శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ని తీసుకురావడం జరిగిందన్నారు. ఎందరో పీఠాధిపతులు, మఠాధిపతులు, మహానుభావులు ధార్మిక సదస్సులో ఇచ్చిన ఓ అమృత గుళిక లాంటి సలహా మేరకే శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ఏర్పాటు చేసినట్టు భూమన కరుణాకర రెడ్డి చెప్పారు. ప్రస్తుతం నాలుగు భాషలలో అద్వితీయంగా, దాదాపు 8 కోట్ల మంది వీక్షకులతో భక్తులందరినీ కూడా అలరింప జేస్తోందన్నారు. నిత్యం స్వామి వారి ఆలయం, అమ్మవారి ఆలయాల్లో జరిగే దైవిక కార్యక్రమాలను చూడగలిగే మహత్కార్యాన్ని భక్తులకు దీని ద్వారా కలుగుతోందన్నారు. పురాణ, ఇతిహాసాల ద్వారా ఆధ్యాత్మిక గ్రంథాల ముద్రణతో పాటు శ్రీ వెంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్టు భక్తి సంకీర్తనలకు ప్రాచుర్యం కలిగిస్తోందని తెలిపారు. గతంలో తాను టీటీడీ పాలకమండలి అధ్యక్షుడిగా ఉన్నప్పుడే 2007, లోను 2008 సంవత్సరాల్లోనే ఇలాంటి ధార్మిక సదస్సులను రెండుసార్లు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. స్వామి వారి అనుగ్రహంతో రెండవ సారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. అంటే 17 సంవత్సరాల తర్వాత మళ్లీ స్వామి వారి అనుగ్రహంతో ధార్మిక సదస్సును నిర్వహించే అవకాశం లభించిందన్నారు. అన్నమాచార్యుల ఉత్సవాలను నిర్వహించడం,108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహాన్ని తాళ్లపాకలో ప్రతిష్ఠ చేయడం వంటి గొప్ప కార్యక్రమాల నిర్వహించామని తెలిపారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. హిందూ ధర్మం గురించి ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేసేందుకే గత మూడు రోజులుగా తిరుమలలో ధార్మిక సదస్సు నిర్వహించడం జరిగిందని భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. దాదాపు 60 మంది పీఠాధిపతులు, మఠాధిపతులు, ద్వైత,అద్వైత, విశిష్ట దివ్య పురుషులు, మహామహులు దేశవ్యాప్తంగా తిరుమల తిరుపతి దేవస్థానాల విజ్ఞప్తి మేరకు ధార్మిక సదస్సు లో భాగస్వామ్యం వహించారని తెలిపారు. ధార్మిక సదస్సులో తమకు కర్తవ్య బోధ చేయడం తీపి జ్ఞాపకాన్ని మధురానుభూతిని కలిగించిందన్నారు. 17 ఏళ్ల తర్వాత జరిగిన శ్రీవేంకటేశ్వర ధార్మిక సదస్సులో సుమారు 19 తీర్మానాలను చేయడం జరిగిందని వాటిని భూమన కరుణాకర రెడ్డి వివరించారు. ఇతర మతస్థులెవరైనా హిందూ మతాన్ని స్వచ్ఛందంగా స్వీకరించాడానికి ఆసక్తి చూపితే.. వారికి తిరుమలలో పవిత్రజల సంప్రోక్షణతో ప్రక్రియ నిర్వహించి, స్వాగతించాలని తీర్మానించడం జరిగిందని భూమన తెలిపారు. పవిత్రజల సంప్రోక్షణకు తిరుమలలో ఓ ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నామని చె%ౠ

# అనాధ పిల్లలకు బట్టలు పంపిణీ



**▸▸ పి ఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్**

**రాము గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు బాలసదను అనాధ పిల్లల మధ్య పుట్టిన రోజు నిర్వహించుకోవడం ఆనందంగా ఉంద తెలిపారు. 42 మంది అనాధ పిల్లలకు అవసరమైన రెడీమేడ్ నైట్ డ్రెస్ లను అందించి వారితో కేక్ కట్ చేయించడం జరిగినది. ఆ తదుపరి గూడూరు లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి గిరినాథ్ దంపతులు పిల్లల తో కలిసి పౌష్టిక అల్పాహారాన్ని స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా గిరినాథ్ మాట్లాడుతూ అనాధ పిల్లల మధ్య పుట్టినరోజు చేసుకోవడం పిల్లల కు కావలసిన దుస్తులు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. గూడూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో కూడా పేద చదువుకునే పిల్లలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరినాథ్ దంపతులు గూడూరు సరస్వతి శిశు మందిరం నందు అదే విధంగా ఆడపిల్లల కు సైకిళ్లు తీసి ఇవ్వడం లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిదాయకంగా ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్ రవిచంద్ర డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్ రియాజ్ అహ్మద్ మల్లెమాల మురళి రెడ్డి వాకాటి రామ్మోహన్ సెక్రెటరీ కే శివయ్య ట్రెజరర్ పి వీరేంద్రనాథ్ మదనమేటి రమణయ్య లయన్ సభ్యులు సీనయ్య ఇలియాజ్ అహ్మద్ రూపేష్ రెడ్డి జక్కం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి రజనీకాంత్ రెడ్డి బాలసదను వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు బాలల భవిష్యత్‌కి అవరోధం

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** కాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లో జిల్లా మహిళా శిశుసంక్షేమశాఖ మరియు వి ఎస్ యు జాతీయ సేవా పథకం సంయుక్తంగా బాల్య వివాహాల నివారించడం, మహిళా చట్టాల పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య జి. యం. సుందరవల్లి ముఖ్య అతిథిగా విచ్చేసి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి కాలేజీలో లోని పి జి విద్యార్థినులకు మాస్టర్ ట్రైనర్ క్రింద శిక్షణ ఇవ్వడం జరిగింది. ఉపకులపతి మాట్లాడుతూ పతి ఒక్క విద్యార్థిని మహిళా చట్టాల పై పూర్తి అవగాహన కలిగి గ్రామాలలో అందరికి అవగాహన కల్గించాలని పిలుపునిచ్చారు. వీరికి బాల్య వివాహ నిషేధిత చట్టము 2006 గురించి జీవో ఎంఎస్ :31, 39 గురించి బాల్యవివాహాలు చేసుకోవడం దాని వలన కలిగే అనర్థాలు గురించి బాల్యవివాహాలు బాలల భవిష్యత్ కి అవరోధంగా ఉన్నాయని కుటుంబపరిస్థితి బాగాలేదని ఆర్థిక, ఇబ్బందుల వలన ఇలాంటి వివాహాలను సమాజంలో జరుగుతున్నాయి. వాటిని ఎవరు ప్రోత్సహించ కుండా బాల్య వివాహం నేరం అని దానికి 2 సంవత్సరాలు జైలు, లక్ష రూపాయలు జరిమానా అని అందరు తెలుసుకొని మీరు పని చేసే గ్రామాలలో అందరికీ తల్లిదండ్రులకు, పిల్లలకు, తెలియజేసి



బాల్యవివాహాలు జరగకుండా చూడాలి అని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బి. సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విజయ ఆనంద కుమార్ బాబు అధ్యక్షత వహించగా డాక్టర్. ఉదయ్ శంకర్ అల్లం కార్యనిర్వాహణ కుడిగా వ్యవరించారు. ఈ కార్యక్రమంలో వి ఎస్ యు అధ్యాపకులు డా. కే. సునీత, డా. బి.వి సుబ్బారెడ్డి, ఐసిపిఎస్ సమత, రమేష్, శ్రీనివాస్ రావు, నరసింహా రావు, ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ మెజార్టీ రావాలి

**మొదటి పేజీ తరువాయి :** వస్తూనే ఉంది. అదే ఆనవాయితీ కొనసాగుతుందన్నారు. టిడిపి వారు వారి అభ్యర్థిని కూడా ప్రకటించేశారు కదా అని రాంకుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్వర్ణముఖి కు తెలుగు గంగ జలాలు రప్పించాలని పలువురు రాం కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా, ఉన్నారుగా ఎం.ఎల్.సి ని తీసుకుని వెళ్ళండి ఆయన అనగా, ఎం ఎల్ సి జోక్యం చేసుకుంటూ సీఎం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, ఈ.ఎన్.సి ఇక్కడ పరిస్థితులను వివరించినట్లు తెలిపారు. ఆలస్యం చేయకుండా రెండు మూడు రోజుల్లో జలాలు తెప్పించగలిగితే రైతులకు ఉపయోగం,జాప్యం అయితే పంటలు ఎండిపోతాయి అని దామోదర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వాకాటి జనార్దన్ రెడ్డి లు రాంకుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వైకాపా నాయకులు నందగోపాల్ రెడ్డి అజిత్ కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్ నాయుడు, పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి శశిధర్ రెడ్డి, రవి రెడ్డి,కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరత్నం, ద్వారకనాథరెడ్డి, సంపత్ కుమార్, మస్తానయ్య భార్గవ్ రామ్, వెంకటేశ్వర్లు, రమణయ్య తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన





**రాము గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.టి.వో ఆదినారా యణ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి గంట ఎంతో ముఖ్యమని తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చున్నారు.సాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం ఐదు వేల రూపాయలు అందజేస్తుందని, ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించాలని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ సునీల్,పట్టణ సీఐ పాపారావు,ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ షరీనా తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న మంగళవారం 6 ఫిబ్రవరి 2024



# అభివృద్ధి పదంలో నెల్లూరు నగరం

**నెల్లూరు,(ప్రశ్నా న్యూస్) :** 34 వ డివిజన్ పర్యటన లో మేయర్ స్రవంతిజయవర్ధన్ ఈ రోజు ఉదయం 10.00 గంటలకు 34 వ డివిజన్ లో నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ కార్పొరేటర్ ఫమీద, డివిజన్ ఇంచార్జి రియాజ్ తో కలిసి అభివృద్ధి పనులను, పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు నగరం లో అభివృద్ధి పనులు అన్ని డివిజన్లలో శరవేగంగా పూర్తి అవుతున్నాయి, ప్రజలు ఎక్కడ రోడ్ కావాలి, డ్రైన్ కావాలి అని అడిగిన వినతులు వచ్చిన వెంటనే వాటిని మంజూరు చేసి పనులు ప్రారంభిస్తున్నాము అన్నారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణ,దోమల నివారణ చర్యలు, విద్యుత్ దీపాలు అన్ని సమస్యలను పరిస్కరించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. మరింతగా నగర సుందరీకరణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికలలో జగనన్న ప్రభుత్వాన్ని, రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభకర్ రెడ్డి గారిని గెలిపించాలి అని 34 వ డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు రియాజ్, నగరపాలక సంస్థ సానిటేషన్ ఇంజనీరింగ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 10 పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదన

▸▸ జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్



**నెల్లూరు, (ప్రశ్నా న్యూస్) :** ఓటర్ల సౌకర్యార్థం జిల్లాలోని 10 పోలీస్ కేంద్రాలను మార్పు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ వారి ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడుతూ శిధిలమైన భవనాల్లో ఉన్న ఆత్మకూరు నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు, కోవూరు నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రం, నెల్లూరు రూరల్ లో రెండు పోలింగ్ కేంద్రాలు, సర్వేపల్లి నియోజకవర్గంలో మూడు పోలింగ్ కేంద్రాలు, ఉదయగిరి నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు మొత్తం 10 పోలింగ్ స్టేషన్లను గుర్తించి అన్ని వసతులు గల సమీపంలోని ప్రభుత్వ భవనాల్లోకి మార్పు చేసేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అంగీకారం తెలిపారు. అలాగే ఆత్మకూరు నియోజకవర్గం లోని నాలుగు పోలింగ్ కేంద్రాలు, ఉదయగిరి నియోజకవర్గం లోని ఒక పోలింగ్ కేంద్రానికి పేరు మార్చేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల మార్పుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియామకం చేశారని, మిగిలిన వారు కూడా పూర్తిస్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. రాజకీయ పార్టీలతో ప్రతివారం సమావేశం నిర్వహిస్తున్నామని వారు కోరిన ప్రకారం ప్రతి సమాచారం అందిస్తున్నామన్నారు. తుది ఓటర్ల జాబితాకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులను భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో ఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తులను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, వైయస్ఆర్సీపీ నుండి వై మురళీధర్ రెడ్డి, సురేంద్రబాబు టిడిపి నుండి ఎస్కే రసూల్, జలదంకి సుధాకర్, శివకుమార్ బిజెపి నుండి బి శ్రీనివాసులు, కాంగ్రెస్ నుంచి ఎ బాల సుధాకర్, బీఎస్పీ నుంచి శ్రీరామ్ పాల్గొన్నారు.

# పాశం అభ్యర్థత్వాన్ని ప్రకటించడంతో టిడిపి శ్రేణులలో ఆనందోత్సవాలు

**రాము -గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ పేరును అధిష్టానం ఖరారు చేసిందన్న సమాచారంతో పట్టణంలోని గడియారం స్ధంభం మరియు పార్టీ కార్యాలయం వద్ద అభిమానులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీకి చెందిన నాయకులు పలువురు టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.శాలువాలతో సత్కరించారు. కార్యాలయంలో నాయకులు,కార్యకర్తలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.గత టిడిపి ప్రభుత్వంలో తప్ప వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబబు నాయుడిని గెలిపించుకోవాలనే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సంబరాల్లో నాయకులు పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య,రహీం, మస్తాన్ నాయుడు, శివకుమార్, ఇశ్రాయిల్ కుమార్, వెంకటేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు..



# వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ




**రాము -గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** స్థానిక త్యాగరాజా వీది లోని శ్రీ కళ్యాణవీరభద్రస్వామి దేవస్థానములో రెడ్ సంస్థ ఆధ్వర్యంలోఇ న్నర్ వీల్ %ఁ %ఆంధ్రమహిళా మండలి. సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర మహిళ మండలి గౌరవ అధ్యక్షురాలు %ఐతీ% రోహినమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాత గా జయలక్ష్మి(లక్ష్మి దంత వైద్యశాల గూడూరు)%ఁ%కోమల్లపుడి రమ 5000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు విష్ణు వందన , స్నేహాలత గార్లు ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

▸▸ కాంగ్రెస్ నాయకులు పరిమళ వెంకటేశ్వర్లు

**రాము-గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తనను గెలిపించాలని ఆ పార్టీ గూడూరు నియోజకవర్గ నాయకులు పరిమళ వెంకటేశ్వర్లు తెలిపారు. గూడూరు పట్టణంలోని ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి,దుకాణాలకు వెళ్ళి కర పత్రాలు అందించారు.గూడూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్దిని ప్రజలు, వ్యాపారులకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కర పత్రాలు అందించారు. అనంతరం పరిమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్, చంద్రబాబు పాలనతో ప్రజలు విసిగి పోయా రన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నా రని తెలిపారు. షర్మిలనాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని, వచ్చే ఎన్నికల్లో తనకు ఓట్లేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సాల్మన్ రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సతీష్ బాబు, కుడుముల రాధయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోండి

▸▸ సీపీఎం నేత చాపలు వెంకటేశ్వర్లు

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** ఓజిలి మండలం పెదపరియ నెల్ క్యాస్ట్ పరిశ్రమ ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మిస్తున్న ప్రహరీ గోడను ఆపాలని సిపిఎం ఆధ్వర్యంలో ఓజిలి డిప్యూటీ తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం నేత చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓజిలి మండలం పెదపరియ రెవెన్యూ గ్రామ నందు సర్వేనెంబర్ 24 ,25పరిధిలో నెల క్యాస్ట్ పరిశ్రమ ప్రభుత్వ భూములు ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మిస్తున్న రెవెన్యూ అధికారులు కు కనబడడం లేదా అని దుయ్యబట్టారు లక్షల రూపాయలు విలువచేసే భూములు కాపాడడంలో రెవెన్యూ అధికారులు భూస్వాములకు పరిశ్రమ యాజమానులకు తొత్తులుగా మారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రహరీ గోడ నిర్మాణం అపాని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశ్రమ చేసే అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు పేదోళ్లు జానెడు జాగా అడిగితే మాత్రం భూములు లేవు చెప్పే అధికారులు భూస్వాములు కబ్జాలు



పాల్పడుతుంటే రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో సిపిఎం నేత బి గోపాలయ్య తదుపరియ్య గ్రామస్తులు చేజర్ల పెంచలయ్య రామయ్య పాల్గొన్నారు